**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.07.12.2018.**

## <u>దోపిడీ మరియు ఫోన్‌ను దొంగిలించిన రెండు కేసులలో నిందితులకు నాలుగు నెలల జైలు శిక్ష విధించిన న్యాయస్థానం</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని 1) సత్యన్నారాయణపురం **క్రైం.నెం.346/2017 సెక్షన్ 380 ఐ.పి.సి, సిసి.నె.772/2017,** 2) సత్యన్నారాయణపురం **క్రైం.నెం.737/2014 సెక్షన్ 394 ఐ.పి.సి, సిసి.నె.324/2017** కేసులలో నిందితుడైన విజయవాడ, భాను నగర్, మధురానగర్‌కు చెందిన సింగిరాతి ఏబియేలు అలియాస్ ఏబియేలు(20), ముత్యాలంపాడుకు చెందిన నున్న అశోక్ కుమర్(20)పై ది.07.12.2018న 1వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం అంగీకరించినందున నిందితులకు రెండు కేసులలో నాలుగు నెలలు జైలు శిక్ష విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

**క్రైం.నెం.346/2017 సెక్షన్ 380 ఐ.పి.సి** కేసుకు సంబంధించి విజయవాడ, సత్యన్నారాయణపురం, రైల్వే క్వార్టర్స్‌లోకి ది.18.06.2017 తెల్లవారు జామున ఇంటిలోకి ప్రవేసించి ఇంటిలోని సెల్‌ఫోన్ మరియు నగదును సింగిరాతి ఏబియేలు అలియాస్ ఏబియేలు(20) దొంగిలించుకుని పోవడం జరిగింది.

**క్రైం.నెం.737/2014 సెక్షన్ 394 ఐ.పి.సి** కేసుకు సంబంధించి విజయవాడ, సత్యన్నారాయణపురం, సాంబమూర్తి రోడ్డులో ది.27/28.12.2014న కె.వి.వి.ఎస్.ఎస్.ఎస్. రామకృష్ణా రెడ్డి అను అతను ట్రైన్ దిగి ఇంటికి వస్తూ ఉండగా సాంబమూర్తి రోడ్డు జింఖానా గ్రౌండ్ దగ్గరకు వచ్చు సరికి సింగిరాతి ఏబియేలు అలియాస్ ఏబియేలు(20), నున్న అశోక్ కుమర్(20) అను నిందితులు అడ్డగించి తన బ్యాగ్‌లోని ల్యాప్ టాప్ మరియు నగదును దొంగిలించుకుని పోవడం జరిగింది.

ఈ నేపథ్యంలో జరిగిన రెండు దొంగతనాలపై బాదితులు సత్యన్నారాయణపురం పోలీస్ స్టేషన్‌లలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేసి రెండు కేసులలో నిందితులైన సింగిరాతి ఏబియేలు అలియాస్ ఏబియేలు(20), నున్న అశోక్ కుమర్(20)లను అరెస్ట్ చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితులైన సింగిరాతి ఏబియేలు అలియాస్ ఏబియేలు(20), నున్న అశోక్ కుమర్(20)లు న్యాయ స్థానంలో నేరం అంగీకరించినందున 1వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీ పి.బాల వెంకట కోటేశ్వర రావు గారు ది.07.12.2018న నిందితులకు రెండు కేసులలో నాలుగు నెలలు జైలు శిక్ష విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---